08ATP27_08ATP27.qxd 06-01-2026 PM 10:17 Page 1



## పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేసిన తహాశీల్దారు అనిల్‌కుమార్



పట్టాదాసు పాసుపుస్తకాలను పంపిణీ చేస్తున్న తహాశీల్దారు

బెలుగుప్ప, జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆవులన్న గ్రామంలో మంగళవారం శ్రీరామదేవాలయం ఆవరణంలో సర్పంచు రామ్మోహన్ చౌదరి, తహాశీల్దారు అనిల్‌కుమార్, రీసర్వే తహాశీల్దారు గురుబ్రహ్మ,ఆధ్వర్యంలో 515 మంది రైతులకుగాను 487 మంది రాజముద్రతో కూడిన పట్టాదారు పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచు రామ్మోహన్ చౌదరి మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో రైతులకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి బొమ్మను ఏర్పాటు చేసి పంపిణీ చేశారు. దానిని రద్దు చేసి నూతనంగా రాజముద్రతో వేయించిన పట్టాదారు పాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ పట్టాదారు పాసుపుస్తకాలలో సందేహాలు, సమస్యలు ఉంటే వెంటనే తెలియజేసి వాటిని పరిష్కరించే విధంగా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎరిస్వామి, వెంకటస్వామి, శ్రీకాంత్, నరసింహులు, శ్రీరాములు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ ఫిలిం ఫెస్టివల్ పోస్టర్ల విడుదల

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త



పోస్టర్లు విడుదల చేస్తున్న దృశ్యం

అనంత షార్ట్ ఫిలిం ఫెస్టివల్ 8వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని మంగళవారం మున్సిపల్ కమీషనర్ జబ్బార్ మియా పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా అనంతపురం ఫిలిం సొసైటీ అధ్యక్షుడు రషీద్‌బాషా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని గత ఏడు సంవత్సరాలుగా నిర్వహిస్తున్నామని, ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు ఇవ్వడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో షార్ట్‌ఫిలిం నిర్మాత, హీరో విజయభాస్కర్ చౌదరి, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అరుదైన వ్యాధిగ్రస్తుడికి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని మామదూరు గ్రామానికి చెందిన భువనేశ్వర్ అరుదైన వ్యాధితో బాధపడుతున్న నేపథ్యంలో అతడి చికిత్స నిమిత్తం ప్రభుత్వం 3.60 లక్షల రూపాయలు విడుదల చేసింది. ముఖ్యమంత్రి సహాయ నిధి మేరకు మంజూరైన 3.60 లక్షల రూపాయల చెక్కును ఎమ్మెల్యే తనయుడు గుత్తి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## 8 మంది అక్రమ మద్యం అమ్మకం దారులు బైండోవర్

అగళి, జనవరి 6 ప్రభాతవార్త

అగళి మండలంలో అక్రమంగా అమ్ముతు పట్టుబడిన 8 మందిని ఎక్సైజ్ పోలీసులు మల్లికార్జున, అగళి తహాశీల్దారు సుబ్బారావు ముందు బైండోవర్ చేశారు. వీరిపై ఇప్పటికే అక్రమ మద్యం అమ్ముతున్న కేసులను ఎక్సైజ్ అధికారులు నమోదు చేశారు. తహాశీల్దారు ముందు వీరిని బైండోవర్ చేయడానికి కారణం, మరల ఆ పని చేయరాదని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో అక్రమ మద్యం అమ్మకుండా ఉండాలన్న ఉద్దేశ్యంతో తహాశీల్దారు కార్యాలయం ముందు బైండోవర్ చేశారు.

## పాఠశాలలకు క్రీడా సామాగ్రి పంపిణీ

రామగిరి, జనవరి 6 ప్రభాతవార్త



విద్యా సామాగ్రిని అందజేస్తున్న మండల విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర ప్రసాద్

రామగిరి మండలం కుంటిమద్ది స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలకు క్రీడా పరికరాలను మండల విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర ప్రకాష్ అందజేశారు. కుంటిమద్ది స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అనంత పద్మనాభం, రామగిరి మండలం కుంటిమద్ది కాంప్లెక్స్ పరిధిలో గల పాఠశాలలన్నిటికీ క్రీడా పరికరాలను రామగిరి మండల విద్యాశాఖ అధికారి ఎస్.వెంకటేశ్వర ప్రకాష్, కుంటిమద్ది స్కూల్ కాంప్లెక్స్ చైర్మన్ అనంతపద్మనాభం కలిసి ఆయా పరిధిలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన క్రీడా పరికరాలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను చదువుతోపాటు క్రీడల్లో కూడా మరింతగా రాణించాలని ఉద్దేశంతో ఈ క్రీడా పరికరాలను పాఠశాలలకు అందజేయడం హర్షనీయమని ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడుకి, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కి, విద్యాశాఖ మంత్రి నారాలోకేష్, స్థానిక ఎమ్మెల్యే పరిటాల సునీతకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ లోని ప్రధానోపాధ్యాయులు, కుంటిమద్ది ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ప్రైమరీ స్కూల్‌ను పరిశీలించిన జిల్లా విద్యాశాఖ అధికారి ప్రసాద్‌బాబు

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

అనంతపురం నగరములోని అరవిందనగర్ ప్రాంతంలో గల ఎస్‌కెడి మున్సిపల్ కార్పోరేషన ప్రమరీ స్కూల్‌ను జిల్లా విద్యాశాఖాధికారి ప్రసాద్‌బాబు సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా విద్యార్థుల వర్క్‌బుక్స్, జి-ఎఫ్ఎల్ఎన్ మెటీరియల్, ఎఫ్-3 అసెస్మెంట్ బుక్స్‌ను పరిశీలించడంతోపాటు తెలుగు, ఇంగ్లీష్ పాఠ్యాభ్యాసంపై విద్యార్థులను చదివించి పరిశీలించారు. అలాగే విద్యార్థుల హ్యాండ్‌రైటింగ్ చాలా మెరుగ్గా ఉందని అభినందిస్తూ, ఇంకా మెరుగుపరచుకోవాల్సిన అంశాలపై సూచనలు చేశారు.



విద్యార్థుల చదువును పరిశీలిస్తున్న జిల్లా విద్యాశాఖ అధికారి

## పోటీలతో పండుగలు చేయకూడదు అందరూ సంతోషంగా జాతర జరుపుకోవాలి

- శాంతి భద్రతలకు విఘాతం కాకూడదు ప్రజలందరికి సవారమ్మ తల్లి ఆశీస్సులు ఉండాలి - కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు





శ్రీ సవారమ్మ దేవతకు పూజలు నిర్వహిస్తున్న దృశ్యం , ఎమ్మెల్యే సురేంద్ర బాబుకు ఘన స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

కుందుర్పి(కళ్యాణదుర్గం), జనవరి 6 ప్రభాతవార్త:

శ్రీ సవారమ్మ దేవత ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడి పంటలతో గ్రామాలు పచ్చదనంతో కళకళలాడాలని కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు పూజలు నిర్వహించారు. కళ్యాణదుర్గం నియోజకవర్గ పరిధిలోని కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన శ్రీ సవారమ్మ జాతరలో పాల్గొన్నారు. అందరి మనసు గెలుచుకున్న ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబుకు టీడీపీ నాయకులే కాదు జనం నీరాజనం పట్టారు. అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. కుందుర్పి మండలం బెస్తరపల్లి గ్రామంలో వందేళ్ల తరువాత జరుగుతున్న శ్రీ సవారమ్మ జాతరలో గ్రామస్థులు ఆహ్వానం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు పాల్గొన్నారు. శ్రీ సవారమ్మ అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు చేసి అమ్మ వారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాల్లో జాతరలు, పండుగలు ప్రజలు బంధువులు,మిత్రులుసంతోషంగా జరుపుకోవాలని ఆశిస్తారని, అలాంటి జాతరలు పోటీ కోసం జరగకూడదని, గ్రామాల్లో కలహాలకు కారణం కాకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించకూడదని ఎమ్మెల్యే సురేంద్రబాబు అభిప్రాయపడ్డారు. గ్రామ దేవతలు గ్రామాల్లో చల్లగా ఉండాలని కొలుస్తారని అది గ్రామీణ సంప్రదాయమని, అలాంటి జాతర వేడుకలలో దేవతలను, దేవుళ్ళను మంచి చేయాలని కోరుకోవాలని అన్నారు. అలాగే అమ్మ వారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండి ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని సవారమ్మను కోరుకున్నానని తెలిపారు. అనంతరం మాజీ సర్పంచ్ రాఘవేంద్ర బాబు, బీకేహెచ్ రాజగోపాల్, వెంకటరమణల ఇళ్లకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను పలకరించి వారి విందును స్వీకరించారు.

## బాలిక మిస్సింగ్ కేసు నమోదు..ఎస్.ఐ

డి.హిరెహాళ్ జనవరి 6 ప్రభాతవార్త

బాలిక మిస్సింగ్ కేసును నమోదు చేసినట్లు ఎస్.ఐ. గురుప్రసాద్ రెడ్డి చెప్పారు. మంగళవారం డి.హిరెహాళ్ మండల కేంద్రం కు చెందిన బాలిక కు 17 సంవత్సరాలు ఉన్నాయని బాలిక తల్లిదండ్రులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్.ఐ.తెలిపారు. బాలిక తల్లిదండ్రులు దినచర్యలో భాగంగా జీవనోపాధి కోసం సమీపంలోని కర్ణాటక బళ్ళారి పట్టణం కు మంగళవారం ఉదయం వెళ్లారని సాయంకాలం తిరిగి ఇంటికి వచ్చేసరికి బాలిక ఇంట్లో లేదన్నారని ఆయన చెప్పారు. బాలిక కోసం తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతికి బంధువులను విచారించినప్పటికీ బాలిక జాడ కనబడలేదని ఫిర్యాదు ఇవ్వడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్.ఐ.తెలిపారు.

## బిసి బాయ్స్ హాస్టల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన ఎంఈఓ

- విద్యార్థుల స్టడీ అవర్స్‌ను కెజిబివిలో తనిఖీ చేసిన ఎంఈఓ

అగళి, జనవరి 6 ప్రభాతవార్త





కెజిబివిలోల విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలిస్తున్న ఎంఈఓ

బిసి హాస్టల్‌ను తనిఖీ చేస్తున్న ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు

మండలకేంద్రమైన అగళి బిసి బాయ్స్ హాస్టల్‌ను మండల ఎంఈఓ-2 చంద్రశేఖర్‌నాయుడు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు వండుతున్న వంటలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా 10వ తరగతి పరీక్షలు రాబోతున్నాయి కావున విద్యార్థుల స్టడీ అవర్స్‌ను పరిశీలించారు. అనంతరం అగళి సంత మార్కెట్ వద్ద ఉన్న కెజిబివి పాఠశాలను ఎంఈఓ ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థులు 10వ తరగతి పబ్లిక్ పరీక్షకు సిద్ధమవుతున్నారు. విద్యార్థులు ఎలా చదువుతున్నారు అన్న విషయాన్ని పరిశీలించారు.

## ఎస్కేయూ, శ్రీసాయి డిగ్రీ కళాశాల ధర్మవరం జట్లు విజయం

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త



ఆటను ప్రారంభిస్తున్న దృశ్యం

స్థానిక యస్వీ డిగ్రీ, పిజి కళాశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఎస్కెయూ ఇంటర్ కాలేజిట్ క్రికెట్ టోర్నమెంట్‌లో రెండవ రోజులో భాగంగా ఆర్డీటీ మైదానంలో ఉదయం జరిగిన ఎస్కెయూ, వివేకానంద డిగ్రీ కళాశాల మధ్య జరిగిన పోరులో ఎస్కెయూ జట్టు అత్యుత్తమ ఆటతీరుతో వివేకానంద డిగ్రీ కళాశాల జట్టును ఓడించి యాభై ఒకటి పరుగుల తేడాతో విజేతగా నిలిచింది. అలాగే ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం, శ్రీ సాయి డిగ్రీ కళాశాల ధర్మవరం మధ్య జరిగిన పోరులో శ్రీసాయి డిగ్రీ కళాశాల ధర్మవరం జట్టు అత్యుత్తమ ఆటతీరుతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల బుక్కపట్నం జట్టును ఓడించి తొమ్మిది వికెట్ల తేడాతో విజేతగా నిలిచింది. ఇందులో గోవా 17 బంతులకు గాను 37 పరుగులు సాధించారు.మరియు వెంకటేష్ 25 బంతులకు గాను 25 పరుగులు సాధించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ స్పోర్ట్స్ బోర్డు ఎస్కెయూ డా.బి.జెస్సీ, ఫిజికల్ డైరెక్టర్లు యం.శ్రీనివాసులు నాయక్, యం.రామ్మోహన్, బి.ఆనంద్, శ్రీరామ్, జయరాం, నరసింహాచారి, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎపిటిఎఫ్ (257) జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక

అనంతపురం న్యూటౌన్, జనవరి 6 ప్రభాతవార్త



జిల్లా అధ్యక్షులు కె.నరేష్‌కుమార్



ప్రధాన కార్యదర్శి మోహన్‌రెడ్డి

ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ (257) అనంతపురం జిఇల్లా నతూన కార్యవర్గాన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన జిల్లా కౌన్సిల్ సమావేశంలో రహస్య ఓటింగ్ విధానంలో ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా కె.నరేష్ కుమార్ 30 ఓట్ల తేడాతో జి.వెంకటేష్‌పై గెలుపొందగా జిల్లా ప్రధాన కార్యదర్శిగా జి.మోహన్‌రెడ్డి 31 ఓట్ల తేడాతో సిరాజుద్దీన్‌పై గెలుపొందారు. అదే సమావేశంలో ఉపాధ్యక్షులుగా దేనియల్, రామాంజినేయులు, ఓబులన్న, సుభద్ర, శేషణిరాజు కార్యదర్శిలుగా రామకృష్ణ, సూర్యనారాయణ, రమేష్‌బాబు, రవి, రంగనాయకులు, సుజాతలు ఎన్నికయ్యారు. వీరితోపాటు 12 మంది రాష్ట్ర కౌన్సిలర్లను కూడా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారిగా రాష్ట్ర అధ్యక్షులు చెన్నుపాటి మంజుల పరిశీలకులుగా రవికుమార్ ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి జి.పాతిరెడ్డి పాల్గొన్నారు.

## వ్యవసాయ యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన

ఎనీటైంమనీ పంటలపై గోరంట్ల రైతులకు అవగాహన

కదిరి వ్యవసాయ పరిశోధన క్షేత్రంలో చియా పంటల పరిశీలన

గోరంట్ల జనవరి 6 ప్రభాత వార్త



కదిరి వ్యవసాయ క్షేత్రంలో గోరంట్ల రైతులు.

ఏడాది మొత్తం పంట దిగుబడి వచ్చే ( ఎనీ టైం మనీ) అనేక పంటల గురించి కదిరి వ్యవసాయ క్షేత్రంలో మంగళవారం గోరంట్ల రైతులకు శాస్త్రజ్ఞులు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆత్మ పథకం లో భాగంగా విత్ ఇన్ డిస్టిక్ ప్రోగ్రాం కింద రైతులకు కదిరి వ్యవసాయ పరిశోధనా స్థానం నందు విజిట్ చేయడం కొరకు గోరంట్ల మండలం నుండి వివిధ గ్రామాల సంబంధించిన రైతులను కదిరి వ్యవసాయ పరిశోధన స్థానమునకు తీసుకు వెళ్లడం జరిగింది అక్కడ వేరుశనగ పంటకు సంబంధించిన విత్తన దశ నుంచి పంట కోత వరకు వచ్చు యాజమాన్య పద్ధతుల గురించి సైంటిస్ట్ ప్రియాంక మరియు వ్యవసాయ శాఖ అధికారి శంకర్ నాయక్ రైతులకు పంటల పైన యాజమాన్య పద్ధతులు వివరించడం జరిగింది. అదేవిధంగా వేరుశనగలోని రకాలు వాటి దిగుబడి తెలపడం జరిగింది అనంతరం, వరిగిరెడ్డిపల్లి గ్రామం నందు ఏటీఎం మెథడ్ లో వివిధ పంటలు వాటి యాజమాన్య పద్ధతులు వివరాలను చెప్పడం జరిగింది అక్కడ రైతులతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది తదనంతరం కదిరి బ్రాహ్మణపల్లి గ్రామమునందు పంట మార్పిడి లో భాగంగా చియా పంటకు సంబంధించిన ఫీల్డ్ విజిట్ చేసి అక్కడ చియా పంట యాజమాన్య పద్ధతులు వాటి వివరాలు మార్కెటింగ్ తదితరి కార్యక్రమాలను రైతులకు వివరించడం జరిగింది . ఈ కార్యక్రమం నందు మండల వ్యవసాయ అధికారి బి శంకర్ నాయక్ మరియు గోరంట్ల మండల సంబంధించిన వివిధ గ్రామాల రైతులు మరియు రైతు సేవా సిబ్బంది పాల్గొనడం జరిగింది .

## బళ్లారి బ్యానర్ అల్లర్ల కేసు

- ఉప ముఖ్యమంత్రి డికె శివకుమార్ విలేకరుల సమావేశం తర్వాత శ్రీరాములు జనార్ధన రెడ్డి సంయుక్త విలేకరుల సమావేశం.

బళ్లారి, జనవరి.06 ప్రభాతవార్త:



విలేకరుల సమావేశంలో మాట్లాడుతన్న శ్రీరాములు జనార్ధన రెడ్డి

బళ్లారిలో జరిగిన బ్యానర్ అల్లర్లు మరియు కాంగ్రెస్ కార్యకర్త రాజశేఖర్ హత్యకు సంబంధించి ఉప ముఖ్యమంత్రి దీరీ శివకుమార్ విలేకరుల సమావేశం నిర్వహించిన వెంటనే, మాజీ మంత్రి తీ. శ్రీరాములు మరియు గంగావతి ఎమ్మెల్యే జనార్ధన రెడ్డి సంయుక్త విలేకరుల సమావేశం నిర్వహించి ప్రభుత్వం, పోలీసు అధికారులు మరియు ఎమ్మెల్యే భరత్ రెడ్డిపై తీవ్ర దాడి చేశారు.బళ్లారిలో డి.కే.సి పర్యటన, మృతుడు రాజశేఖర్ ఇంటిని సందర్శించడం మరియు కుటుంబానికి సంతాపం తెలియజేయడం గురించి ప్రస్తావిస్తూ, శ్రీరాములు "సంఘటన జరిగిన రోజు ఏమి జరిగిందో ఫోటోల ద్వారా విడుదల చేసి తప్పుడు ప్రచారం చేశారు. ఐదు నుండి ఆరు వందల మందిని ఇక్కడికి తీసుకువచ్చారనేది అబద్ధం" అని ఆరోపించారు.తుపాకీ కాల్పులు, పోలీసుల జాప్యం ఆరోపణలుమొదట, సంఘటన సమయంలో జనార్ధన రెడ్డిపై దాడికి ప్రయత్నించారు. ఆ సమయంలో సంఘటన స్థలంలో ఇద్దరుముగ్గురు పోలీసులు మాత్రమే ఉన్నారు. అప్పుడు సతీష్ రెడ్డి గన్‌మ్యాన్ కాల్పులు జరిపారు. బుల్లెట్లు జనార్ధన రెడ్డిని లేదా అతని కారును ఢీకొని ఉండాల్సింది, కానీ కొద్ది దూరం తప్పిపోయాయి. ఇటీవల కొన్ని బుల్లెట్లు దొరికాయని శ్రీరాములు అన్నారు. "సంఘటన సాయంత్రం 7 గంటలకు జరిగినప్పటికీ, ఎస్పీ రాత్రి 9 గంటలకు సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఐజీ కూడా అదే సమయంలో వచ్చారు. ఏఎస్పీ రవికుమార్‌కు ముందస్తు సమాచారం ఉన్నప్పటికీ, ఉద్దేశపూర్వకంగా ఆలస్యం చేశారు" అని ఆయన ఆరోపించారు. పరిస్థితి అదుపు తప్పినప్పుడు కూడా ఏఎస్పీ రవికుమార్ టియర్ గ్యాస్ ప్రయోగించడానికి అనుమతి ఇవ్వడంలో ఆలస్యం చేశారని, ఇది పరిస్థితిని మరింత దిగజార్చిందని ఆయన అన్నారు.సస్పెన్షన్‌కు డిమాండ్‌నేను డీకేకి విజ్ఞప్తి చేస్తున్నాను ఎస్పీ పవన్ నజ్జూర్‌ను సస్పెండ్ చేయడానికి బదులుగా, ఏఎస్పీ రవికుమార్‌ను సస్పెండ్ చేయాలి. రాములుకు వ్యతిరేకంగా పనిచేసినందున అతన్ని మళ్ళీ బళ్లారికి పంపుతున్నారు" అని శ్రీరాములు ఆగ్రహం వ్యక్తం చేశారు.నాపై 302 హత్య కేసు నమోదు చేస్తానని ఐజీ చెప్పారు. నాపై ఇప్పటికే క్రిమినల్ కేసు ఉంది. ఏ కేసు నమోదు చేయాలో ఐజీ భరత్ రెడ్డితో చర్చిస్తున్నానని ఆయన తీవ్రమైన ఆరోపణ చేశారు. ముందస్తు ప్రణాళికతో దాడి జరిగిందనే ఆరోపణవారు బార్ షాపు నుండి సోడా బాటిళ్లలో పెట్రోల్ తో వచ్చారు. ఇది ముందస్తు ప్రణాళికతో చేసిన దాడి. భరత్ రెడ్డి సినిమా శైలిలో వచ్చి జనార్ధన రెడ్డిని అంతం చేయాలని ప్లాన్ చేశాడు" అని ఆయన అన్నారు. తిళీశి రవికుమార్ సంఘటన స్థలంలో లేరు. జనార్ధన రెడ్డిని చంపి మాపై కేసు నమోదు చేయడానికి కుట్ర జరిగిందని ఆయన ఆరోపించారు. రాజశేఖర్ హత్య కేసు"రాజశేఖర్ హత్యతో మాకు సంబంధం లేదు. భరత్ రెడ్డి పక్కనే ఉన్నప్పుడు ఆయన గన్ మాన్ కాల్పులు జరిపాడు" అని ఆయన స్పష్టం చేశారు. "రెండుసార్లు పోస్టుమార్టంలు జరిగాయి. శరీరంలో బుల్లెట్ లేదని చూపించడానికి వారు ప్రయత్నించారు. కానీ వాస్తవానికి, రాజశేఖర్ శరీరంలో నాలుగు బుల్లెట్లు ఉన్నాయి" అని శ్రీరాములు ఒక ముఖ్యమైన ఆరోపణ చేశారు.సాక్ష్యాల విధ్వంసం గురించి తీవ్రమైన ఆరోపణలురాజశేఖర్ తండ్రి సురేంద్ర రెడ్డి అంత్యక్రియలకు ముందు భూమిని తవ్వి మట్టిని తయారు చేస్తున్న ఫోటోను చూపించిన శ్రీరాములు, "సంప్రదాయం ప్రకారం దహన సంస్కారాలు జరగాలి. కానీ కుటుంబం డిమాండ్ చేసినప్పటికీ మృతదేహాన్ని దహనం చేశారు. సాక్ష్యాలను నాశనం చేయాలనే ఉద్దేశ్యంతో ఇది జరిగింది" అని ఆరోపించారు.ఏఎస్పీ రవికుమార్ కుటుంబ సభ్యులను బెదిరించి శవాన్ని పాము గుంటలో వేసి దహనం చేశారని ఆయన తీవ్రమైన ఆరోపణలు చేశారు."ఇది ఉద్దేశపూర్వక హత్య. మన రాజకీయ భవిష్యత్తును నాశనం చేయడానికి ప్రయత్నం జరుగుతోంది. కేసు సీబీఐకి వెళితే, అందరూ ఖచ్చితంగా బయటపడతారు" అని ఆయన అన్నారు.డీఎస్పీ నందారెడ్డి, ఏఎస్పీ రవికుమార్‌లను వెంటనే సస్పెండ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ

చిలమత్తూరు, జనవరి 6నప్రభాతవార్త



పట్టాదారుపాసుపుస్తకాలు పంపిణీ చేసిన దృశ్యం

మండలంలోని వెఖరనలవల్లి గ్రామపంచాయతీ ఎర్రనింగేపల్లి రెవెన్యూ గ్రామానికి చెందిన రీ సర్వే అయిన పొలాలకు సంబంధించిన పట్టాదారు పాసుపుస్తకాలను సంబంధిత రైతులకు ఎస్.ముదిరెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభలో కూటమి నాయకుల చేతులమీదుగా ఉచితంగా పంపిణీ చేశారు. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ఆదేశాల మేరకు రెవిన్యూ శాఖ ఆధ్వర్యంలో రైతులకు పట్టాదారుపాసుపుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ శ్రీనివాసులు, జనసేన కన్వీనర్ చిన్న ప్రవీణ్, బీజేపీ శ్రీనివాసులు, రంగారెడ్డి, అంజనప్ప, బయపరెడ్డి, వేమనారాయణ, బాలాజీ, రమణ, అగ్గి శ్రీనివాసులు, శ్రీరామిరెడ్డి, డిష్ అంజి, విజయలక్ష్మి, మురళి, శ్రీరామ్‌నాయక్, డీలర్లు ఆంజనేయులు, జగదీష్, పవన్, డిప్యూటీ తహాశీల్దార్ జగన్నాథ్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య

రామగిరి, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని నసనకోట గ్రామంలో ఓ రైతు పురుగుల మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన రైతు జగదీశ్వరరెడ్డి (50) అప్పులబాధతో ఆదివారం పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వెంటనే రైతును అనంతపురం ఆసుపత్రికి తరలించారు. అక్కడ వైద్య చికిత్సలుపొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందినట్టు బంధువులు, గ్రామస్తులు తెలిపారు. మృతునికి భార్య లక్ష్మిదేవి ఉంది. తనకున్న కొద్దిపాటి వ్యవసాయ పొలంలో బోర్లు వేయించడంతోపాటు వ్యవసాయం కోసం అప్పులు చేశారు. అప్పులు తీర్చేందుకు ఉన్న భూమిని కూడా అమ్మేశాడు. ఇంకా అప్పులు మిగిలి ఉండటంతో అవి తీర్చే మార్గం కనిపించక ఆత్మహత్య చేసుకున్నాడని గ్రామస్తులు తెలిపారు. సంఘటన విషయం తెలియగానే రామగిరి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

## ఘనంగా దైవజనులు జాన్ పాల్ జన్మదిన వేడుకలు

జాన్ పాల్ ను సన్మానించిన పాస్టర్లు తదితరులు

గుమ్మఘట్ట జనవరి 06 ప్రభాతవార్త



కేక్ కట్ చేస్తున్న దైవజనులు జాన్ పాల్

మండల పరిధిలోని గోనభావి గ్రామంలో షాలేము క్రిష్టియన్ బ్రదరన్ అసెంబ్లీ మినిస్ట్రీ నాయకులు దైవజనులు గోనభావి జాన్ పాల్ జన్మదినాన్ని పురస్కరించుకుని ఫిలి ప్పీ సువార్తమ్మ స్వగృహంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు స్థానిక సంఘ సభ్యులు ఆర్ కొత్తపల్లి పాస్టర్ యాకోబు బ్రహ్మ సముద్రం సిఐజి మిషన్ సంఘ పెద్ద యేషేపు మరియు సభ్యులు గోనభావి సంఘ పెద్ద పైయింటి తిమోతి కాదలూరు మరియు కణేకల్ క్రాస్ సేవకులు ఇస్సాకు రాయదుర్గం చందు చిన్న పిల్లలు షాలేము మినిస్ట్రీ సంఘ సభ్యులు గోనభావి ఫిలిప్పీసువార్తమ్మ కుటుంబ సభ్యులు కలిసి జన్మదిన వేడుకలు ప్రార్థనతో ప్రారంభించారు కీర్తనలతో దేవున్ని కీర్తించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దైవజనులు కొత్తపల్లి యాకోబు మాట్లాడుతూ గర్భఫలము దేవుడు ఇచ్చే బహుమానం సంవత్సరాది మొదలుకొని సంవత్సరాది వరకు దేవుడు కాపాడాడు ముందు రాబోయే దినాలలో దేవుడు ఆశీర్వాదిస్తు దీవిస్తాదని మాట్లాడాడు తదనంతరం కేకు కట్ చేసి పంచి పెట్టారు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి సన్మానించారు ఈ కార్యక్రమంలో దైవజనులు యాకోబు, సంఘ పెద్ద పైయింటి తిమోతి,యేషేపు, శ్యామ్,బ్రహ్మసముద్రం ,సి అండ్ ఐ జి మిషన్ ఏసేపు శ్యాంబాబు నాగరాజు సంఘ సభ్యులు దైవజనులు కలుగోడు సమూయేలు,కణేకల్ క్రాస్ కాదలూరు ఇస్సాకు ,రాయదుర్గం చందు,బ్రదర్ రాము, జాన్సన్ మైలరి బుడిమేపల్లి సంసోను, ఫిలిప్పీ సువార్తమ్మ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## 22 నుంచి ఆంధ్ర-విదర్భ జట్ల మధ్య రంజీ ట్రోఫీ

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త



ఆర్డిటి క్రీడా మైదానం వేదికగా ఈ నెల 22 నుంచి రంజీ ట్రోఫీ మ్యాచ్ జరగనుందని ఏడిసిఏ కార్యదర్శి యుగంధర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆంధ్ర జట్టు విదర్భ జట్ల మధ్య జనవరి 22 నుంచి 25 వరకు రంజీ ట్రోఫీ మ్యాచ్‌ను ఆర్డిటి క్రీడా మైదానంలో నిర్వహించేందుకు ఏసిఏ కేటాయించిందని ఆయన పేర్కొన్నారు. విదర్భ జట్టుతో ఆంధ్ర జట్టు ఈ సీజన్‌లో జరుగుతున్న 5వ మ్యాచ్ అని ఆయన పేర్కొన్నారు. ఆంధ్ర జట్టులో రికీబుయ్ కెప్టెన్ కె.ఎం.భరత్ వికెట్ కీపర్ నితీష్‌కుమార్‌రెడ్డి, స్టార్ ఆల్ రౌండర్లు పాల్గొననున్నారన్నారు. అదే విధంగా విదర్భ జట్టు నుంచి కెప్టెన్ అక్షయ్ వార్కర్ యాస్ రాథోడ్ వైస్‌కెప్టెన్ డాలిస్‌మలేవార్ అమ్మాన్‌మొకడే రవికుమార్‌సమర్థ్ దృసోరేతో పాటు ఆల్ రౌండర్ సచికెన్ బూటే వంటి కీలక ఆటగాళ్లు పాల్గొననున్నారని ఆయన పేర్కొన్నారు. ఈనెల 19న ఇరుజట్లు ఆర్డిటి క్రీడామైదానానికి చేరుకుంటాయని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏడిసిఏకి ఈ టోర్నీకి కేటాయించిన ఏసిఏకు ఆయన ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## మార్షల్ ఆర్ట్స్ వర్క్‌షాప్‌ను సద్వినియోగం చేసుకోండి - డిఎస్‌డిఓ మంజుళ

అనంతపురం సిటీ, జనవరి 6 ప్రభాతవార్త

ఏపి పర్యటక ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో జరగనున్న మార్షల్ ఆర్ట్స్ వర్క్‌షాప్‌లో జిల్లా క్రీడాకారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా క్రీడాభివృద్ధి అధికారిని మంజుళ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ పర్యటక ప్రాదికార సంస్థ ఆధ్వర్యంలో జనవరి 8 నుంచి 10 వరకు విజయవాడలోని భవాని ఐ ల్యాండ్‌లో ఆవకాయ్ అమరావతి సినిమా, సంస్కృతి, సాహిత్య ఉత్సవాన్ని నిర్వహిస్తోందన్నారు. అందులో మార్షల్ ఆర్ట్స్ విభాగాలైన కరాటే, తైక్వాండో, జూడో ఉషూ, కుంఫూ క్రీడా విభాగాలకు కూడా అవకాశం కల్పిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అకాడమీలు, క్లబ్బులు క్రీడా శిక్షకులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

06ATP27_06ATP27.qxd 06-01-2026 PM 10:15 Page 1



## రైతులకు, రైతు కూలీలకు కేంద్ర ప్రభుత్వం వికసిత్ గ్యారెంటీ చట్టం ఎంతో ఉపయోగం

మడకశిర జనవరి 06 ప్రభాతవార్త


సింగిల్ విండో డైరెక్టర్ చంద్ర శేఖర్

కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన వికసిత్ గ్యారెంటీ గ్రామీణ ఉపాధి చట్టం గ్రామీణ ప్రాంత రైతులకు రైతు కూలీలకు ఎంతో మేలు చేకూర్చే విధంగా ఉందని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు మరియు సింగల్ విండో డైరెక్టర్ ఎస్. చంద్రశేఖర్ ఒక ప్రకటన లో తెలియజేశారు. కొత్తగా చట్టం ద్వారా గ్రామీణ కూలీలకు కల్పించే గ్రామీణ ఉపాధి వంద రోజులు పనిని 125 రోజులు పెంచడం జరిగిందని అదేవిధంగా పనులు చేసిన తర్వాత 15 రోజులకే వేతనాలు చెల్లించే విధంగా చట్టబద్ధమైన నిబంధనలను కేంద్ర ప్రభుత్వం తీసుకురావడం ద్వారా కూలీలకు ఆర్థిక బద్ధత కేంద్ర ప్రభుత్వం కల్పించడం జరిగిందని, గ్రామీణ ప్రాంతాలలో అవసరమైన పనులు అభివృద్ధి కార్యకలాపాల రూపకల్పన ద్వారా గ్రామ పంచాయతీలో గ్రామ సభల ద్వారా నిర్ణయించుకునే అధికారం పంచాయతీలకు ఈ చట్టం ద్వారా తీసుకురావడం జరిగిందని ఆయన తెలియజేశారు. కేవలం గుంతలు తీయడమే కాకుండా గ్రామ అవసరాలకు అనుగుణంగా వివిధ రకాల పనులు చేపట్టేందుకు అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు. రైతులకు అవసరమైన సమయంలో కూలీల కొరత ఏర్పడకుండా ఉండేందుకు పంట పనులను ఎక్కువగా ఉన్న కాలంలో 60 రోజుల విరామాన్ని ఈ చట్టంలో పొందుపరచడం జరిగిందని వివరించారు. రైతులు మరియు కూలీలు మధ్య సమతుల్యతను కాపాడే కీలక నిర్ణయం తీసుకుందని తెలిపారు. ముఖ్యంగా రైతు కూలీలకు 125 రోజులు ఉపాధి కల్పించడం జరిగిందని దీనిపై రైతులు సంతోషం వ్యక్తం చేసి .ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి అలాగే కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.అయితే ఈ మంచి చట్టంపై ప్రజలను తప్పుదోవ పట్టించే విధంగా ప్రతిపక్షాలు నిరాధార ఆరోపణలు చేస్తున్నాయని వారి మాటలను ప్రజలు నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రజలలో ఆదరణ లేని ప్రతిపక్షాలు ఏదో ఒక అంశాన్ని వక్రీకరించి ప్రజలను అమాయకులను చేసుకొని వాడుకుంటున్నారని విమర్శించారు ఈ కొత్త చట్టంపై గ్రామాల్లోనూ గ్రామ సభల ద్వారా కమిటీలను ఏర్పాటు చేసుకుని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నామని ఈ సందర్భంగా చంద్రశేఖర్ తెలిపారు.

## ప్రతిషాపులో బాటిల్‌ను స్కాన్‌చేసి అమ్మకాలు జరపాలి

ధర్మవరంటౌన్, జనవరి 6 ప్రభాతవార్త


మాట్లాడుతున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

ఎక్సైజ్ ఏపీ సురక్ష యాప్ ద్వారా ప్రతి షాపు లో ప్రతిబాటిలను స్కాన్ చేసి అమ్మకాలు జరపాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య తెలిపారు. ఈమేరకు మంగళవారం ధర్మవరం ఎక్సైజ్ శాఖ కార్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీచేశారు. రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయనమాట్లాడుతూ... ప్రభుత్వం నుంచి ఎలాంటి అనుమతులు లేకుండా కర్నాటక మద్యం కానీ నాటుసారా కానీ అక్రమంగా విక్రయిస్తే చట్టరీత్యా కఠినచర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. తరచుగా బెల్ట్ షాపులపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని, ఎక్సైజ్ నేరాలను చేసే వ్యక్తులను, పాతనేరస్థులను బైండోవర్ కేసులు నమోదు చేయాలన్నారు. అదేవిధంగా మద్యం ను ఎమ్మార్పీరేట్లకే అమ్మాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఫోర్స్ మెంట్ ఎక్సైజ్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ శ్రీరామ్, స్థానిక సీఐ చంద్రమణి, ఎస్ఐ లు చాంద్ బాషా, నాగరాజులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరనున్న మండల నేతలు

బత్తలపల్లి, జనవరి 6 ప్రభాతవార్త


కాషాయ కండువా కప్పుకోనున్న నేతలు

మండలానికి చెందిన పలువురు నేతలు, కార్యకర్తలు భారీగా బిజెపిలో చేరడానికి రంగం సిద్ధం చేసుకున్నారు.ఈనెల 8వ తేదీన మండలంలోని ఎం.చెర్లోపల్లి గ్రామానికి చెందిన సింగిల్ విండో మాజీ అధ్యక్షులు కేశవపల్లి వెంకటచౌదరి, నల్లబోయిన పల్లికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ వెంకటేశ్వర్ రెడ్డి ఇరువురు నేతలు వందలాది మంది కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరనున్నట్లు వారు ఇరువురు పేర్కొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నవ భారత నిర్మాణంలో భాగస్వాములు కావడానికి కార్యకర్తలతో కలిసి బిజెపిలో చేరనున్నట్లు తెలిపారు.ఈ నెల 8వ తేదీన బత్తలపల్లి ఎమ్మార్వో ఆఫీస్ నుండి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి,ఆర్కే కళ్యాణమండపంలో కాషాయ జెండా ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమంలో చేరనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి సంధి రెడ్డి శ్రీనివాస్,జిల్లా అధ్యక్షులు జిఎం శేఖర్,మంత్రి నియోజకవర్గ ఇన్చార్జ్ హరీష్ బాబు సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నట్లు తెలిపారు.కావున పార్టీ శ్రేణులు,కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## పుట్టిన నాటి నుంచే అన్ని వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరి

- జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ కె. సురేష్ బాబు


ఆశాడే కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

శ్రీ సత్య సాయి జిల్లా (వైద్యము)జనవరి 6 ప్రభాతవార్త

పుట్టిన బిడ్డ మొదలుకొని మొదటి జన్మదినోత్సవం వరకు ప్రతి శిశువుకు అవసరమైన అన్ని వ్యాధి నిరోధక టీకాలు తప్పనిసరిగా వేయాలని జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ కె. సురేష్ బాబు సూచించారు.మంగళవారం శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి మండల పరిధిలోని వెంగళమ్మ చెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన ఆశా డే సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా అసంక్రమిత మరియు సంక్రమిత వ్యాధుల సర్వేను సక్రమంగా నిర్వహించి, వివరాలను ఆన్లైన్‌లో నమోదు చేయాలని సిబ్బందికి ఆదేశించారు. జాతీయ క్షయ వ్యాధి నియంత్రణ కార్యక్రమంలో భాగంగా క్షయ వ్యాధి లక్షణాలు ఉన్న వ్యక్తులను గుర్తించి, వారికి తప్పనిసరిగా కఫ పరీక్షలు నిర్వహించాలని తెలిపారు. క్షయ వ్యాధి బాధితులను సకాలంలో గుర్తించి పూర్తి చికిత్స అందిస్తే వ్యాధి వ్యాప్తిని అరికట్టడంతో పాటు బాధితులు, వారి కుటుంబ సభ్యులను రక్షించవచ్చని పేర్కొన్నారు.అలాగే కుష్టు వ్యాధి సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని సూచించారు.ఇటీవల నిర్వహించిన పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతంగా అమలు చేసినందుకు వైద్యాధికారులు, పర్యవేక్షకులు, ఆరోగ్య సిబ్బంది మరియు ఆశా కార్యకర్తలను డాక్టర్ సురేష్ బాబు అభినందించారు.

## నాయకులు ఐకమత్యంగా పార్టీ బలోపేతంపై దృష్టి పెట్టండి

మడకశిర ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు


నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే దృశ్యం

అమరాపురం జనవరి 6 ప్రభాతవార్త

మండల పరిధిలోని ఆలదపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని ఆలదపల్లి,కనకనపల్లి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులతో మంగళవారం మడకశిర ఎమ్మెల్యే సత్యసాయి జిల్లా అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ప్రత్యేకంగా సమావేశమైనారు. నాయకులు విభేదాలు విడి ప్రతి ఒక్కరూ కలిసి మెలిసి పార్టీ బలోపేతమే లక్ష్యంగా పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ అభివృద్ధికి ఎలాంటి పనులు కావాలన్నా చేయడానికి మేము సిద్ధంగా ఉన్నట్లు దీనిపై గ్రామపంచాయతీ నాయకులు కలిసికట్టుగా సమావేశమై తీర్మానాన్ని తయారుచేసి తమకు అందజేయాలని పేర్కొన్నారు. గ్రామస్థాయిలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామ అభివృద్ధి పై నాయకులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు రత్నమ్మ నరసింహమూర్తి, మండల టిడిపి కన్వీనర్ కృష్ణమూర్తి, జడ్పిటిసి స్వారక్క నరసింహమూర్తి, మండల టిడిపి క్లస్టర్ కో కన్వీనర్ మంజుతారక్, మాజీ సర్పంచులు పాండురంగప్ప, చంద్రప్ప, పంచాయతీ టిడిపి కన్వీనర్ యంజారప్ప, మాజీ ఎంపీటీసీ నరసింహప్ప, ఫీల్డ్ అసిస్టెంట్ ముద్దరాజు, ఆని మేటర్ అశోక్ ,కనకనపల్లి రామకృష్ణ,మాజీ డీలర్ ముద్దన్న, డీలర్లు తిప్పేస్వామి ,దేవరాజు, తిప్పేస్వామి, శివకుమార్, సురేష్, ఈరన్న,త్యాగరాజు, సిద్ధప్ప, జయన్న, శ్రీనివాస్ ,దాసప్ప ,నారాయణప్ప వెంకటేష్,రేవన్న,భూతన్న,గంగాదరప్ప తదితరులు పాల్గొన్నారు.

## పేద ప్రజలకు వరంలా ముఖ్యమంత్రి సహాయ నిధి... ఎమ్మెల్యే రాజు

81 మంది లబ్ధిదారులకు 21 లక్షల 9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.

మడకశిర టౌన్ జనవరి 6 ప్రభాతవార్త


లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కులను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రాజు

మడకశిర పట్టణం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు ఆసుపత్రి బిల్లులను లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న 81 మందికి 21 లక్షల 9 వేల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ.టిడిపి జిల్లా అధ్యక్షులు ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లు. పంపిణీ చేయడం జరిగింది. కూటమి ప్రభుత్వంలో పేద ప్రజలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఒక వరంలా మారనుంది, ప్రజలు ఆరోగ్య సమస్యల పట్ల ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్న బిల్లులను ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ సకాలంలో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చెక్కులు మంజూరు కావడం జరుగుతుందన్నారు, గతంలో ఎన్నడూ లేని విధంగా ఇప్పుడు పెద్ద ఎత్తున మడకశిర నియోజకవర్గానికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేయడం జరుగుతుంది. వైసిపి ప్రభుత్వ పాలనలో ముఖ్యమంత్రి సహాయ నిధి ని వైసిపి నాయకులు నిర్వీర్యం చేసి పేద ప్రజలను ఆదుకోకుండా ధనార్జనే ధ్యేయంగా పనిచేయడం జరిగింది. ఆ విధంగా కాకుండా కూటమి ప్రభుత్వంలో ఆసుపత్రి చికిత్స చేయించుకొని అర్హులైన ప్రతి ఒక్కరూ ముఖ్యమంత్రి సహాయ నిధికి అర్జీలు పెట్టుకున్న వారందరికీ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు తీసుకున్న లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువ నాయకులు మంత్రివర్యులు లోకేష్ బాబు పవన్ కళ్యాణ్ గారికి స్థానిక ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి లకు సకాలంలో చెక్కులను పంపిణీ చేసి మమ్ములను ఆదుకున్నందుకు ప్రత్యేకమైన ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సభ్యులు సింగల్ విండో అధ్యక్షులు అన్ని మండల కన్వీనర్లు చైర్మన్లు నాయకులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనియన్ ధర్నా


గేట్‌మీట్ ధర్నాలోపాల్గొన్న యూనియన్ నాయకులు

పుట్టపర్తి టౌన్, జనవరి 6, ప్రభాతవార్త

పుట్టపర్తి ఆర్టిసి డిపో ముందు నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ నాయకులు మంగళవారం డిపో అధ్యక్షులు శివ శంకర్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. కడప జోన్ వ్యాప్తంగా ఉన్న అపరిష్కృత సమస్యలను పరిష్కరించాలని స్థానిక పుట్టపర్తి డిపో ముందు గేట్ ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కడప జోన్ వ్యాప్తంగా 8 జిల్లాల్లో ఉన్న అన్ని డిపోలలో కేంద్ర కార్యాలయం ఇచ్చిన ఉద్యోగ భద్రత అమలు చేయాలని, డ్రైవర్, కండక్టర్ల ప్రమోషన్స్ కు సంబంధించి న్యాయ ప్రక్రియ ద్వారా ఉన్న అడ్డంకులను తక్షణమే తొలగించి పదోన్నతులను చేపట్టాలన్నారు. కడప జోన్ వ్యాప్తంగా ఆర్టీసీ సిబ్బందిపై జరుగుతున్న దాడులను అరికట్టాలని,అన్ని కేటగిరీలకు సంబంధించి గ్రేడ్ వన్ ప్రమోషన్స్ ను మంజూరు చేయాలన్నారు.మహిళా సిబ్బందికి చైల్డ్ కేర్ లీవులు మంజూరు చేయాలని,సిబ్బందికి చెల్లించవలసిన మంత్లీ ఇన్సెంటివ్ ను సకాలంలో చెల్లించాలన్నారు. కేంద్ర కార్యాలయం ఇచ్చిన ఆదేశాల మేరకు జోన్ నందు ఉన్న అన్ని యూనిట్లలో సిక్కులకు జీతాలు చెల్లించి డిమాండ్లు పరిష్కరించాలని తెలిపారు. ఈ కార్యక్రమానికి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీరామ్ నాయక్, జిల్లా కార్యదర్శి షబ్బీర్, జిల్లా నాయకులు మరియు గ్యారేజ్ కమిటీ నాయకులు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మత్స్యకార సంక్షేమ సమితి జిల్లా అధ్యక్షుడిగా బెస్త పవన్‌కుమార్

- శ్రీశైలంలో జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో ఎన్నిక

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త


బెస్త పవన్‌కుమార్

మత్స్యకార సంక్షేమ సమితి అనంతపురం జిల్లా అధ్యక్షుడిగా బెస్త పవన్‌కుమార్ ఎన్నికయ్యారు. మంగళవారం శ్రీశైలంలో జరిగిన మత్స్యకార సంక్షేమ సమితి రాష్ట్ర కమిటీ సమావేశంలో సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఉమ్మడి మహేష్, కార్యదర్శి నారాయణమూర్తి ఆధ్వర్యంలో బెస్త పవన్‌కుమార్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా బెస్త పవన్‌కుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకముంచి అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ మత్స్యకారుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానన్నారు.

## రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్న టిడిపి

నియోజకవర్గ ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి విమర్శ

పెనుకొండ జనవరి 6 (ప్రభతవార్త)


ఇంటలెక్చువల్ ఫోరం అధ్యక్షుడు గోపాల్ రెడ్డి

రాయలసీమకు తెలుగుదేశం పార్టీ తీరని అన్యాయం చేస్తుందని వైఎస్ఆర్సిపి పెనుకొండ నియోజకవర్గం ఇంటెలెక్స్ వెల్ ఫోరం అధ్యక్షులు గోపాల్ రెడ్డి విమర్శించారు. మంగళవారం ఆయన పత్రికలకు ఓ ప్రకటన విడుదల చేశారు. గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాయలసీమ తాగునీటి,సాగునీటి అవసరాలను దృష్టిలో పెట్టుకొని రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పథకాన్ని తీసుకొచ్చారని వైఎస్సార్‌సీపీ ఇంటెలెక్చువల్ ఫోరం పెనుకొండ నియోజకవర్గ అధ్యక్షుడు చెన్నమ రెడ్డి గోపాల్ రెడ్డి తెలిపారు. ప్రస్తుత రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆ ప్రాజెక్టులను నిలిపివేయడం ద్వారా రాయలసీమకు తీరని అన్యాయం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేయడం వల్ల ఈ ప్రాంతం వెనుకబాటుకు గురవుతోందని,రైతాంగం తీవ్రంగా నష్టపోతోందని తెలిపారు.తాగునీటి, సాగునీటి, వ్యవసాయ రంగ అవసరాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని విమర్శించారు. రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ పనులను ఆపేశారని తెలంగాణ అసెంబ్లీ సాక్షిగా ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్వయంగా వెల్లడించారని గుర్తుచేశారు.ఇంతకంటే పెద్ద సాక్ష్యం ఏమికావాలని గోపాల్‌రెడ్డి ప్రశ్నించారు. విద్యావంతులు,మేధావులు, రాజకీయ పార్టీలనాయకులు ఈవిషయంపై ఆలోచించాలని పిలుపునిచ్చారు.

## ఆర్టీసీ డిపో ముందు ఎన్ఎంయూఏ ధర్నా

-యాజమాన్యం సమస్యలు పరిష్కరించాలని డిమాండ్


ఉరవకొండ ఆర్టీసీ డిపో ముందు ధర్నా నిర్వహిస్తున్న ఎన్ఎంయూఏ కార్మికులు

ఉరవకొండ, జనవరి 6 ప్రభాతవార్త

ఉరవకొండ ఆర్టీసీ డిపో ముందు మంగళవారం నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్ (ఎన్ఎంయూఏ) ధర్నా నిర్వహించింది. ఈ సందర్భంగా అసోసియేషన్ డిపో కార్యదర్శి యం.నారాయణస్వామి మాట్లాడుతూ జీవో నంబర్ 50, 51 ద్వారా రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీను ప్రభుత్వంలో విలీనం చేసి 01-01-2020 నుండి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించినప్పటికీ ప్రభుత్వ ఉద్యోగులకు ఉన్న హక్కులు, సౌకర్యాలను ఆర్టీసీ ఉద్యోగులకు కల్పించడానికి ఆర్టీసీ అధికారులు నిరాకరిస్తున్నారన్నారు. గత 40 సంవత్సరాలుగా కొందరు ఆర్టీసీ అధికారులు సిబ్బందిపైన కొనసాగించిన దమనకాండను, నిరంకుశ వైఖరిని విడనాడటానికి నిరాకరిస్తూ సిబ్బందిపైన యథేచ్ఛగా తమ కర్కషత్వాన్ని కొనసాగిస్తూ విధి నిర్వహణలో చోటు చేసుకునే చిన్న పొరపాట్లకు కూడా సిబ్బందిని విధుల నుండి సస్పెండ్ చేయడం, ఉద్యోగాల నుండి తొలగించడం, పబ్లిక్ కంప్లైంట్స్ పేరుతో ఉద్యోగులను వేధింపులకు గురి చేయడం, కేంద్ర కార్యాలయం జారీ చేసిన ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయకుండా అరాచకాలకు పాల్పడటం కడప జోన్ వ్యాప్తంగా జరుగుతోందన్నారు. ఇందుకు నిరసనగా సంస్థ ఈడీకు గత ఏడాది డిసెంబర్ 22న వినతిపత్రం అందించి సమస్యల పరిష్కారం కోసం జోన్‌లోని అన్ని యూనిట్లలో డిసెంబర్ 30, 31న రెండు రోజులు ఎర్ర బ్యాడ్జీలు ధరించి పెద్దఎత్తున నిరసన తెలియజేయడం జరిగిందన్నారు. అయినా యాజమాన్యంలో మార్పు లేనందున 6,7 తేదీల్లో ధర్నాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎంయూఏ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సౌలభ్యం కోసమే కొత్త పాస్ పుస్తకాలు: తహసిల్దార్ భాస్కర్ రెడ్డి


రైతులకు రీసర్వే పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న తాహసిల్దార్ ,మండల కూటమి నాయకులు

తాడిమర్రి జనవరి 6 (ప్రభాతవార్త)

మండల పరిధిలోని కే ఎన్ పాలెం గ్రామానికి సంబంధించి రీ సర్వే పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం తాహసిల్దార్ భాస్కర్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ చేశారు. తాహసిల్దార్ మాట్లాడుతూ రీ సర్వే తో రైతులకు సమగ్ర సమాచారంతో పాటు పాస్ పుస్తకాలు మీద రాజముద్ర కలిగిన పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి రాష్ట్ర నాయకులు సంధి రెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో రాజకీయ నాయకులు ఫోటోలు పాస్ పుస్తకాల మీద ముద్రించుకుని రైతులను భయాందోళనకు గురిచేసిన చేశారన్నారు. మా కూటమి ప్రభుత్వం రాజముద్ర తో రైతులకు కొత్త పాస్ పుస్తకాలు పంపిణీ చేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకు టిడిపి మండల కన్వీనర్ కూచి రాము, బిజెపి మండల కన్వీనర్ దేవర రాము, ముదిగుబ్బ మండలం ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, తాడిమర్రి మాజీ ఎంపీపీ కొణిదల రాజశేఖర్, మాజీ కన్వీనర్ సాయి, నిడిగల్లు సర్పంచ్ భూషణ, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ కొంకా నాగార్జున, బిజెపి మండల ఉపాధ్యక్షులు అనుగుత్తి రమణ, మండల ప్రధాన కార్యదర్శి ఆర్వేటి ఆనంద్, బిజెపి మండల మాజీ ఉపాధ్యక్షులు పోతలయ్య, మరువ పల్లి వన్నూర్ రెడ్డి, సీ సీ రేవు సోమశేఖర్ రెడ్డి, రెవిన్యూ అధికారులు, రైతులు, బిజెపి నాయకులు, టిడిపి నాయకులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త

రాష్ట్రవ్యాప్తంగా రైతులను ఆదుకునేందుకు పంటను గిట్టుబాటు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తోందని గుత్తి టిడిపి ఇన్‌చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ పేర్కొన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో మంగళవారం మార్క్‌ఫెడ్, నాఫెడ్ ఆధ్వర్యంలో కందుల కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమశాతం బట్టి గరిష్టంగా క్వింటాల్ 8 వేల రూపాయలతో కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగపరచుకోవాలని ఆయనపేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డ్‌చైర్మన్ జక్కలచెరువుప్రతాప్,వైస్‌చైర్మన్ మాణిక్ బాషా, మార్కెట్‌యార్డ్ కార్యదర్శి రామాంజనేయులు, టిడిపిమండల కన్వీనర్ లక్ష్మీరంగయాదవ్, జిల్లా ఉపాధ్యక్షుడు బద్రివలి, గిరిజన శాఖ డైరెక్టర్ రమేష్‌నాయక్, నాయకులు సోమశేఖర్, రామకృష్ణ, సుంకన్న, సుధాకర్, సునీత, శ్రీదేవి, రవి, భరత్, బాలకృష్ణ, డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పెన్షన్ డే వేడుకలు..

పెంచనర్ల కోసం పోరాటం చేస్తాం..

గుంతకల్ రైల్వే, జనవరి 06 ప్రభాత వార్త


పెన్షనర్ డివిజన్ సెక్రెటరీ మస్తాన్ వలి కి సన్మానం

గుంతకల్ రైల్వే డివిజన్లోని రైల్వే పెన్షనర్లు వెల్ఫేర్ ఫెడరేషన్ ఆఫీసు యందు పెన్షనర్స్ డివిజనల్ సెక్రటరీ మస్తాన్ వలి ఆధ్వర్యంలో పెన్షనర్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా కళాధర్ (జోనల్ ప్రెసిడెంట్ )వర్కింగ్ ఎంప్లాయిస్ డివిజనల్ సెక్రటరీ విజయ కుమార్ స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా చీఫ్ మేనేజర్ పాల్గొన్నారు. పలువురు మాట్లాడుతూ పే కమిషన్ కోసం కేంద్ర ప్రభుత్వ తో రాజీ లేని పోరాటం ఫెడరేషన్ చేస్తుంది. కొంత మంది పని కట్టుకొని ఈ పేకమిషన్‌లో పెన్షనర్స్‌కు పెరుగుదల ఉండదని పుకార్లు సృష్టిస్తున్నారు. అలాంటి వదంతులు నమ్మవద్దు రెగ్యులర్ ఎంప్లాయిస్‌తోపాటు పెన్షనర్స్‌కు కూడా పెరుగుదల సాధించి తీరుతామని మస్తాన్ వలి తెలిపారు, అలాగే జూన్ మరియు డిసెంబర్ నెలల మధ్య రిటైర్ అయిన కార్మికులకు జనవరి 2006 నుండి రావలసిన నేషనల్ ఇంక్రిమెంట్ ఇప్పించగలమన్నారు. ఎవరికైనా సమస్యలు ఉంటే మా దృష్టికి తెస్తే పరిష్కరిస్తామని తెలిపారు, రైల్వే హాస్పిటల్‌లో ఫిజీషియన్ డాక్టర్ ఒక్కరే ఉన్నారని, అడిషనల్ గా ఇంకొక ఫిజీషియన్ డాక్టర్‌ని నియమించాలని డిమాండ్ చేశారు, అలాగే యాదగిరి సెక్షన్‌లో పని చేసే వారికి, రిటైర్డ్ ఎంప్లాయిస్ కోసం ఒక రెఫరల్ హాస్పిటల్‌ను కేటాయించాలని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో కరీంభాష ,సాయి శేఖర్,కనకరాజు ప్రసాద్,నాగరాజు,వలి,ఎల్లయ్య, రిటైర్డ్ ఎంప్లాయిస్ తదితరులు పాల్గొన్నారు.

## ఐదుగురు జూదరులు పోలీసుల అదుపులోకి

రొళ్ల జనవరి6 ప్రభాతవార్త:


జూదదారులను చూపుతున్న ఏఎస్ఐ ఇదాయతుల్లా

మండలంలో పేకాట శిబిరంపై పోలీసులు మంగళవారం దాడులు చేసి ఐదుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి నుంచి రూ.830 నగదు స్వాధీనం చేసుకుని గేమింగ్ యాక్ట్ కేసు నమోదు చేసినట్లు చెప్పారు.మండలంలోని గిరినాయకనపల్లి గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో ఎస్ఐ గౌతమి తన సిబ్బందితో కలిసి దాడి నిర్వహించినట్లు తెలిపారు. మండలంలో అసాంఘిక కార్యకల్పాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

## అయ్యవారిపల్లిలో కరెంటోళ్ల జనబాట

- పాల్గొన్న తిరుపతి ప్రధాన కార్యాలయం సీజీఎం ఉమాపతి

గుంతకల్లు, జనవరి 6 ప్రభాతవార్త


కరపత్రాలు పంపిణీ చేస్తున్న దృశ్యం

గుంతకల్లు మండల పరిధిలోని అయ్యవారిపల్లి గ్రామంలో మంగళవారం కరెంటోళ్ల జనబాట కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా తిరుపతి ప్రధాన కార్యాలయం సీజీఎం ఉమాపతి పాల్గొని కరపత్రాలు పంపిణీ చేసి ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామంలో నాణ్యమైన విద్యుత్ అందుతోందా లేదా అని వినియోగదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ అందించాలన్న లక్ష్యంతో కరెంటోళ్ల జనబాటకు శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ప్రతి మంగళ, శుక్రవారాల్లో నిర్దేశిత గ్రామాలను అధికారులు సందర్శించి సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తారని పేర్కొన్నారు. విద్యుత్ సమస్యల కోసం 1912, 18004251155333 టోల్ ఫ్రీ నెంబర్లను సంప్రదించవచ్చని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఏఈ అబ్దుల్‌మన్నన్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం ఆర్టీసి కార్మికుల ధర్నా


కార్మికులు ధర్నా చేస్తున్న దృశ్యం

గుత్తి, జనవరి 6 ప్రభాతవార్త

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ ఆధ్వర్యంలో స్థానిక ఆర్టీసి డిపోఎదుట మంగళవారం కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కడప జోన్ పరిధిలో ఉన్న అన్ని డిపోలల్లో ఉద్యోగ భద్రత సర్క్యులర్ అమలు చేయాలని, పదోన్నతి కల్పించాలని, ఖాళీలు భర్తీ చేయాలని, అన్ని కేటగిరిలకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎన్వి రాముడు, శంకరయ్య, గౌడ్, మురళి, బాలా ప్రసాద్, లోకేష్, సుంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఓరియంటల్ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన డివైఈఓ

లేపాక్షి, జనవరి 6 ప్రభాతవార్త


ప్రధానోపాధ్యాయులతో సమావేశమైన డివైఈఓ

మండల కేంద్రంలోని ఓరియంటల్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా ఉప విద్యాశాఖ అధికారి జాన్ రెడ్డప్ప తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. మరింత నాణ్యతగా విద్యార్థులకు భోజనాన్ని అందజేయాలని ఆయన సూచించారు. మెనూ ప్రకారమే భోజనాన్ని విద్యార్థులకు అందచేయాలని పేర్కొన్నారు. అనంతరం ఓరియంటల్ పాఠశాలలో మండలంలోని 10వ తరగతి విద్యార్థులకు 100 రోజుల యాక్షన్‌ప్లాన్‌పై ప్రధానోపాధ్యాయులకు పలుసూచనలు అందజేశారు. ఉన్నత విద్యాశాఖ సూచించిన మేరకే తరగతులు నిర్వహించాలన్నారు. ప్రతి విద్యార్థి తరగతులకు వచ్చేవిధంగా ఉపాధ్యాయులుచర్యలు తీసుకోవాలన్నారు. 100శాతంఉత్తీర్ణతే ప్రధానలక్ష్యంగా ముందుకుసాగాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ నాగరాజునాయక్, కుళ్లాయప్ప ప్రధానోపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.


మధ్యాహ్న భోజనం పథకాన్ని తనిఖీ చేస్తున్న దృశ్యం

# సుబ్బరాయసాగర్ షట్టర్ మరమ్మతు పూర్తి

-తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదు - రైతులు ఆందోళన చెందవద్దు
- టిడిపి పుట్లూరు మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాస్‌నాయుడు



మాట్లాడుతున్న టిడిపి మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాస్‌నాయుడు

పుట్లూరు, జనవరి 6 ప్రభాతవార్త

సుబ్బరాయసాగర్ షట్టర్ మరమ్మతు పూర్తయిందని తాగు, సాగునీటికి ఎలాంటి ఇబ్బంది లేదని, రైతులు ఆందోళన చెందవద్దని టిడిపి పుట్లూరు మండల కన్వీనర్ గుత్తా శ్రీనివాస్‌నాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సుబ్బరాయసాగర్ షట్టర్ మరమ్మతుల కారణంగా పుట్లూరు, గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల చెరువులకు సాగునీటిని విడుదల చేయడంలో కొంత ఆలస్యం జరిగిందన్నారు. ఈ సమస్య ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ దృష్టికి రాగానే సంబంధిత మంత్రితో చర్చించి షట్టర్ మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ఎంపీఆర్ డ్యామ్‌లో సుమారు 4.5 టీఎంసీల నీటి నిల్వ ఉండటంతో సాగునీటి అవసరాలకు, అలాగే త్రాగునీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది లేదని రైతులకు భరోసా ఇస్తున్నామన్నారు. బుక్కరాయసముద్రం, గార్లదిన్నె, నార్పల మండలాల రైతులకు ఈ నెల 15వ తేదీ వరకు హెచ్‌ఎంసి ద్వారా సాగునీటిని అందించడం జరుగుతుందని తరువాత సుబ్బరాసాగర్ ద్వారా పుట్లూరు, గరుగుచింతలపల్లి, కోమటికుంట్ల చెరువులకు నీటిని విడుదల చేస్తామని స్పష్టం చేశారు. ఈ కీలక సమస్యను సకాలంలో పరిష్కరించి రైతులకు భరోసా కల్పించిన ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీకి రైతుల తరఫున, తెలుగుదేశం పార్టీ తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. కొందరు వైసిపి నాయకులు కావాలనే నీటిని విడుదల చేయలేదని దుష్ప్రచారం చేయడం అవాస్తవమన్నారు. ప్రజలను గందరగోళానికి గురిచేయడమే వారి లక్ష్యమని రైతులు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. సాగునీటి విషయంలో ప్రభుత్వం పూర్తిగా అప్రమత్తంగా ఉందన్నారు. పంట పొలాలకు తప్పకుండా నీళ్ల అందుతాయని హెచ్‌ఎల్‌సి ఎస్ఇ తెలియజేశారని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిస్ట్రిబ్యూటరీ వైస్ ప్రెసిడెంట్ సత్యంరెడ్డి, వాటర్ బోర్డ్ ప్రెసిడెంట్ గూడూరు నాగిరెడ్డి, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎల్.కె. చెన్నారెడ్డి, ఓబులనాయుడు, ఎస్‌సి సెల్ అధ్యక్షులు రామాంజి, రామ్మోహన్‌నాయుడు, చంద్ర, నారాయణరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# వివేకానందుడిని విద్యార్థులు ఆదర్శంగా తీసుకోవాలి

తాడిపత్రిటౌన్, జనవరి 6 ప్రభాతవార్త



స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న దృశ్యం

స్వామి వివేకానందుడిని ప్రతి ఒక్క విద్యార్థి ఆదర్శంగా తీసుకోవాలని తాడిపత్రి ప్రైవేటు స్కూల్స్ అసోసియేషన్ పట్టణ అధ్యక్షులు నాగవీరారెడ్డి పేర్కొన్నారు. జనవరి 12న స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని తాడిపత్రి పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఏబివిపి ఆధ్వర్యంలోఓ సెమినార్ నిర్వహించడం జరిగింది. ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి నాగవీరారెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద చెప్పినట్లు ప్రతి విద్యార్థి జీవితంలో మైదానానికి వెళ్లి ఆటలాడుకోవడం అలవర్చుకోవాలన్నారు. తెలిపారు. ఏబివిపి రాష్ట్ర సంయుక్త కార్యదర్శి అఖిల్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ భారతదేశ ఘనతను విదేశాలకు చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఇనుప కండరాలు ఉక్కు నరాలు వజ్ర సంకల్పం మనసు కలిగినటువంటి 100 మంది యువకులను నాకు ఇస్తే దేశానికి స్వాతంత్రం ఇస్తానటువంటి వివేకానందను మనం ఆదర్శంగా తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ శివరామకృష్ణ, అధ్యాపకులు వీరస్వామి, సృజన, క్రిష్ణప్రియ, తదితర అధ్యాపకులు, ఏబివిపి నాయకులు కుళ్ళాయప్ప, మనోజ్, భాస్కర్, హర్షిత్ పాల్గొన్నారు.

# కోనవీరాంజనేయస్వామికి ఆకుపూజలు



తాడిపత్రిరూరల్, జనవరి 6 ప్రభాతవార్త

మండలంలోని ఆలూరుకోనలో వెలసిన శ్రీకోనవీరాంజనేయస్వామి ఆలయంలో మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ధనుర్మాసం పురస్కరించుకుని ఉదయం స్వామివారికి అర్చకులు అభిషేకాలు, అర్చనలు, తదితర పూజలు నిర్వహించారు. అనంతరం పలువురు భక్తులు స్వామివారికి ఆకుపూజలు చేయించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. అదేవిధంగా శ్రీరంగనాథస్వామి, శ్రీశిరిడిసాయిబాబాను దర్శించుకుని పూజలు నిర్వహించారు. హాజరైన భక్తులు అన్నదాన సత్రంలో భోజనాలు చేశారు.

# దేవరకు హాజరైన పలువురు వైసిపి నేతలు



దేవరకు హాజరైన వైసిపి నేతలు, తదితరులు

పెద్దపప్పూరు, జనవరి 6 ప్రభాతవార్త

పెద్దపప్పూరు మండలం నామనాంకపల్లి గ్రామంలో మంగళవారం శ్రీపెద్దమ్మతల్లి దేవరను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ వైసిపి మండల కన్వీనర్ వెన్నపూస రఘునాథరెడ్డి, మూల భాస్కర్‌రెడ్డి ఆహ్వానం మేరకు శ్రీపెద్దమ్మతల్లి దేవరకు తాడిపత్రి నియోజకవర్గ వైసిపి మాజీ సమన్వయకర్త విఆర్ రామిరెడ్డి, విఆర్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ వైసిపి జిల్లా అధ్యక్షుడు పైలా నరసింహయ్య, పెద్దపప్పూరు ఎంపిపి రామిరెడ్డి, మూలే రామేశ్వర్‌రెడ్డి, అప్పు లక్ష్మినారాయణ, చుక్కలూరు పుల్లయ్య, ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, నాగేశ్వర్‌రెడ్డి, జయరాం, శంకర్‌రెడ్డి, తదితరులు హాజరయ్యారు.

# ఏపిటిఎఫ్ క్యాలండర్ ఆవిష్కరించిన ఎంఈఓ

అమడగూరు, జనవరి 6 ప్రభాతవార్త

అమడుగూరు జెడ్‌పిహెచ్ పాఠశాలలో ఏపిటిఎఫ్ క్యాలెండర్‌తో పాటు డైరీని మండల విద్యాశాఖాధికారి జిలాన్‌బాషా మంగళవారం ఏపిటిఎఫ్ నాయకుల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఉపాధ్యాయుల అపరిష్కృతంగా వున్న సమస్యలు, పిఆర్‌సి, ఐఆర్ మంజూరు, యాప్‌ల ఒత్తిడిని తగ్గించాలని ప్రభుత్వాన్ని నాయకులు డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓతో పాటు ఏపిటిఎఫ్ నాయకులు నారాయణ, వంకమద్ది శ్రీనివాసులు, ఇన్‌చార్జ్ హెచ్‌ఎం ప్రభాకర్, ఇమామ్‌ఖాసీం, రాయరప్పు రాజశేఖర్, ప్రకాష్, రామాంజులు, ఈశ్వరయ్య, మహిళా ఉపాధ్యాయినిలు పాల్గొన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# జిల్లాలో పార్టీ బలపేతానికి కృషి చేయాలి

- జె.సి ప్రభాకర్‌రెడ్డిని కోరిన టిడిపి జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త



పూల నాగరాజు, శ్రీధర్‌చౌదరిలను సన్మానించిన దృశ్యం

జిల్లాలో పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేయాలని తాడిపత్రి మున్సిపల్ చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డిని ఇటీవల పార్టీ జిల్లా అధ్యక్షునిగా ఎన్నికైన పూల నాగరాజు కోరారు. మంగళవారం తాడిపత్రికి వచ్చిన పూల నాగరాజు జె.సి ప్రభాకర్‌రెడ్డితో పాటు ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డిని వారి నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా జె.సి ప్రభాకర్‌రెడ్డితో ఆయన మాట్లాడుతూ అనంతపురం జిల్లాలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేయాలని పార్టీ చేస్తున్న పలు సంక్షేమ పథకాలు, సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించాలని, కార్యకర్తలు ఆ బాధ్యతలు తీసుకునేలా చూడాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజుతో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరిని జె.సి ప్రభాకర్‌రెడ్డి శాలువాలతో సన్మానించారు.

# పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, మిథున్‌రెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి



పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని కలిసిన రమేష్‌రెడ్డి



తాడిపత్రిటౌన్, జనవరి 6 ప్రభాతవార్త

తిరుపతిలో మంగళవారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డితో పాటు పెద్దిరెడ్డి మిథున్‌రెడ్డిని వైసిపి రాష్ట్ర కార్యదర్శి కొనుదుల రమేష్‌రెడ్డి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు పలు విషయాలపై చర్చించినట్లు సమాచారం.

# గాండ్లవారిపల్లిలో పట్టాదారుపాస్ బుక్కుల పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న టిడిపి నాయకులు

ముదిగుబ్బ, జనవరి 6,ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న రాజముద్రలతో కూడిన ఈ పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం మండల పరిధిలోని గాండ్ల వారి పల్లి గ్రామంలో మంగళవారం రెవెన్యూ అధికారులు గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా తాసిల్దార్ నారాయణస్వామి మాట్లాడుతూ రీ సర్వే డిప్యూటీ తాసిల్దార్ సి గంగన్న ఆధ్వర్యంలో ఈకార్యక్రమంవిజయవంతంగా నిర్వహించారు. ఈకార్యక్రమంలో స్థానిక సర్పంచ్ సూర్యనారాయణ రాష్ట్ర రైతు విభాగ కార్యదర్శి రమేష్ బాబు ముదిగుబ్బ మండల తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్ చేతులు మీదుగా రైతులకు ఈ పాస్ పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా టిడిపి క్లస్టర్ఇంచార్జ్ మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు కొత్త పట్టాదారు ఈ పాస్ పుస్తకాల పంపిణీకి ప్రభుత్వం ఏర్పాటు చేసిందని గతంలో జగన్ ఫోటోతో జారీ చేసిన పాస్ పుస్తకాల్లోని తప్పిదాలను సవరించి ప్రభుత్వ రాజముద్రతో క్యూఆర్ కోడ్స్ తో కూడిన పాస్ బుక్కులను కూటమిప్రభుత్వం అందిస్తోందనితెలిపారు .గత ప్రభుత్వంలో చేసిన తప్పిదాలను సరిచేసి రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా రైతులకు తమ భూముల హక్కులకు ఎటువంటిభంగం కలిగించకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. కూటమి ప్రభుత్వం రైతు ప్రభుత్వం అని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక రైతులతో పాటు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అన్నదాన కార్యక్రమం

నంబులపూలకుంట, జనవరి 6 ప్రభాతవార్త

శ్రీ షిరిడి సాయి సేవా సంస్థ ఆధ్వర్యంలో మరికొమ్మదిని రాగులమ్మ గుడి వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సభ్యులు మాట్లాడుతూ..రాగులమ్మ గుడి వద్ద సొసైటీ ఆధ్వర్యంలో మండప నిర్మాణం కొరకు 30 చదరాల మోల్డింగ్ కార్యక్రమం చేశారు. తన తండ్రి కీర్తిశేషులు దానం రెడ్డి పెద్దిరెడ్డి జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమం నిర్వహించినట్లు కమర్షియల్ టాక్స్ ఆఫీసర్ జ్ఞానానంద రెడ్డి తెలిపారు. తండ్రి నేర్పిన సద్గుణాలతో పదిమందికి సేవ చేయాలనే దృక్పథంతో మున్ముందు సేవా కార్యక్రమాలు మండలంలో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీ శిరిడి సాయి సేవా సంస్థ ప్రెసిడెంట్ రవళి వైస్ ప్రెసిడెంట్ పురుషోత్తం రెడ్డి, ట్రెజరర్ తరుణ్ కుమార్ రెడ్డి, సెక్రటరీ మోహన్ రెడ్డి, సభ్యులు కుటుంబ సభ్యులు తిమ్మారెడ్డి, ప్రకాష్, తరుణ్, మోహన్, వినోద్ పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వ హయాంలో ఏపి ఆర్థిక వ్యవస్థను సర్వనాశనం చేశారు

-భూముల రక్షణ కోసమే ప్రభుత్వం రీ సర్వే -పట్టాదారుపాసుపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి



పట్టాదారుపాసుపుస్తకాన్ని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి

అమడగూరు, జనవరి 6 ప్రభాతవార్త

జగన్ పాలనలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పూర్తిగా సర్వనాశనం చేశారని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని రామనాథపురంలో నిర్వహించిన పట్టాదారుపాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ఆర్డీఓ సువర్ణతో కలిసి ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూముల రక్షణ కోసమే ప్రభుత్వ రీ సర్వే చేయించి రాజముద్ర కలిగిన పట్టాదారు పాసుపుస్తకాలను రైతులకు అందిస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే 67 లక్షల కుటుంబాలకు 64 వేల కోట్లు ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేస్తున్నామన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా 67 లక్షల విద్యార్థులకు 10 వేల కోట్లు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ప్రతి రైతుకు ఏటా 20 వేలు మూడు దశల వారీగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రైతుల ఖాతాలో డబ్బులు జమ చేస్తున్నామన్నారు. స్త్రీ శక్తి పథకం ద్వారా ఆర్టీసి బస్సుల్లో 2.3 కోట్ల మంది మహిళలు లబ్ధి పొందుతున్నారన్నారు. ఆర్డీఓ సువర్ణ మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారం కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. అలాగే రైతుల ఆస్తి వివాదాలను శాశ్వతంగా పరిష్కరించేందుకు రెవిన్యూ క్లినిక్ ఏర్పాటు చేసి క్షేత్రస్థాయిలో పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆమడగూరు మండల సహకార సంఘం అధ్యక్షుడు మండల కన్వీనర్ గోపాల్‌రెడ్డి, మాజీ జెడ్‌పిటిసి శ్రీనివాస్‌రెడ్డి, టీడీపీ యువ నాయకుడు శ్యాంబాబునాయుడు, రాష్ట్ర ఆర్థిక మౌలిక వసతుల కార్పోరేషన్ డైరెక్టర్ కాలే నాయక్, బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి చింతా శరత్‌కుమార్‌రెడ్డి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ నంజప్ప, మండల తహశీల్దార్ రామనాథ్‌రెడ్డి, ఎంపిడిఓ మునెప్ప, కుమార్‌రెడ్డి, ఓడి చెరువు మండల కన్వీనర్ శెట్టి వారి జయచంద్ర, సర్వేయర్ సురేంద్రబాబు, శ్రీనివాస్ నాయుడు, చంద్రశేఖర్, కుమార్‌నాయుడు, జగన్‌మోహన్‌నాయుడు, వెంకటరెడ్డి, రామాంజనేయులునాయుడు, బాబురెడ్డి, రాజారెడ్డి, హనుమంతురెడ్డి, నాగేంద్రరెడ్డి, లక్ష్మినారాయణ, గోవిందునాయుడు, ఈశ్వర్‌రెడ్డి, మండల వడ్డెర్ల సంఘం అధ్యక్షుడు పిఆర్‌పి రమణ, రమేష్‌నాయుడు, వేమనారాయణ, ఆది, మల్లి, తిరుపాల్, బండి శంకర్, డీలర్లు శంకర్‌నాయుడు, రాజారెడ్డి, రెడ్డప్ప, రమణ, బాలు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# చెత్త సేకరణ పనులను పరిశీలించిన డిపిఓ



చెత్త సేకరణ పనులను పరిశీలిస్తున్న డిపిఓ నాగరాజు నాయుడు

అనంతపురం రూరల్, జనవరి 06 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం ఉప్పర పల్లి గ్రామ పంచాయతీ లో ప్రతి రోజూ జరుగుతున్న ఇంటి ఇంటి చెత్త సేకరణ మరియు చెత్త నుండి సంపద కేంద్రను మంగళవారం డిపి ఓ నాగరాజు నాయుడు సందర్శించి, ప్రతి రోజు చెత్త ను తడి చెత్త పొడి చెత్త వేరు చేసి వర్మీ తయారు చేయాలని క్లాప్ మిత్రాలకు సూచనలు ఇవ్వడమైనది, అదే విధంగా ఇంటి పన్నులు మరియు ట్రేడ్ లైసెన్స్ పన్నులు, అన్ని పన్నులను ఒక నెల లోపు 100 శతము పూర్తి చేయాలని నిర్దేశించడమైనది.ఈ కార్యక్రమం లో పంచాయతీ అభివృద్ధి అధికారి వర్ల శంకర్, పంచాయతీ సిబ్బంది, కంప్యూటర్ ఆపరేటర్ శివ, తదితరులు పాల్గొన్నారు.

# సజావుగా యూరియా పంపిణీ



యూరియా కోసం క్యూలైన్‌లో వేచి ఉన్న రైతులు

నల్లచెరువు జనవరి 6, ప్రభాతవార్త

మండల పరిధిలోని ఎర్రగుంటపల్లి ఆర్‌ఎస్‌కేలో మంగళవారం మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రియ ఆధ్వర్యంలో రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సుమారు 230 మంది రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేసినట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ హరిత, ఏఈఓ యుగంధర్ పాల్గొన్నారు.

# అతిథి అధ్యాపక పోస్టుకు దరఖాస్తులు చేసుకోండి

అమడగూరు, జనవరి 6 ప్రభాతవార్త

ఆమడగూరు ఆదర్శ పాఠశాల, కళాశాలలో పిజిటి ఫిజిక్స్ అతిథి అధ్యాపక పోస్టుకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష పేర్కొన్నారు. అర్హత గల అభ్యర్థులు తమ ధృవపత్రాలతో కళాశాల ప్రధానోపాధ్యాయులను సంప్రదించాలన్నారు. అభ్యర్థులు ఎంఎస్‌సి పిజిక్స్, బిఈడి చేసిన వారు అయి వుండాలన్నారు. ఇతర వివరాలకు 9963080704కు సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

# అతిథి టీచర్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

నల్లచెరువు జనవరి 6, ప్రభాతవార్త

నల్లచెరువు మండల పరిధిలోని దేవిరెడ్డిపల్లి ఏపీ ఆదర్శ పాఠశాలలో కాళీగా ఉన్న అతిథి ఉపాధ్యాయ పోస్టుకు అర్హులైన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పాఠశాల ప్రిన్సిపాల్ బావ ఫక్రుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంగ్లం (ఇంగ్లీష్) సబ్జెక్టులో పోస్టు గ్రాడ్యుయేషన్, బిఈడి అర్హత కలిగిన ఒక అతిథి ఉపాధ్యాయ పోస్టు ఖాళీగా ఉందని పేర్కొన్నారు.అర్హత కలిగిన అభ్యర్థులు ఈ నెల 7వ తేదీన జరిగే ఇంటర్వ్యూలకు నేరుగా హాజరుకావాలని సూచించారు.ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.12,000 గౌరవ వేతనం చెల్లించనున్నట్లు తెలిపారు.అర్హులైన అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# డిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే



డిటిఎఫ్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే సింధూర

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త

డెమొక్రటిక్ టీచర్ ఫెడరేషన్ 2026 నూతన క్యాలెండర్‌ను పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి ఆవిష్కరించారు. మంగళవారం మండలంలోని కుసుమ వారిపల్లె పర్యటకు వచ్చిన సందర్భంలో ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మార్కెట్ పాలక మండలి ఛైర్మెన్ పూల శివప్రసాద్, డైరెక్టర్ నిజాం, టిడిపి నాయకులు జాకీర్ అహ్మద్, ఇర్షాద్, జనసేన మండల కన్వీనర్ మేకల ఈశ్వర్, డిటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్‌లాజమ్, నాగరాజు ఇతర నాయకులతో కలసి క్యాలెండరన్‌ను ఆవిష్కరించారు. అంతకు ముందు కొండకమర్ల ఉన్నత పాఠశాల కాంప్లెక్ ఛైర్మెన్ హరిక్రిష్ణానాయక్ డిటిఎఫ్ డైరీ ఆవిష్కరించారు. ఈ కార్య క్రమంలో ఉపాధ్యాయులు సోమశేఖర్‌నాయక్, అతావుల్లా పాల్గొన్నారు.

# వడ్డే ఓబన్న జయంతికి ఎమ్మెల్యేకు ఆహ్వానం



ఎమ్మెల్యేను ఆహ్వానిస్తున్న వడ్డెర నాయకులు

ఓబుళదేవరచెరువు, జనవరి 6, ప్రభాతవార్త

మండల కేంద్రంలో ఈ నెల 11న నిర్వహించే స్వాతంత్ర సమరయోధుడు, వడ్డెర్ల ఆరాధ్యుడు వడ్డే ఓబన్న జయంతికి హాజరు కావాలని స్థానిక వడ్డెర సంఘం నాయకులు పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిని ఆహ్వానించారు. మండల వడ్డెర సేవా సంఘం ఆధ్వర్యంలో వడ్డే ఓబన్న జయంతిని అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఈ వేడుకకు ముఖ్యఅతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డిని వడ్డెర నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం మండల అధ్యక్షుడు ఇడగుట్ట ఆంజనేయులు, నాయకులు కుంచెపు శ్రీనివాసులు, డ్రైవర్ జయచంద్ర, చన్నకేశవులు, రంగనాయకులు, దిగువపల్లి వెంకటనారాయణ, వెంకటేష్, టైలర్ కిష్ట, టైలర్ శ్రీరాములు, పల్లపు రమణ, దామోదర్, వైభవి ఆంజనేయులు, శ్రీనివాసులు, బోడుగుండ్లపల్లి వెంకటనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలకు పరిష్కారం చూపండి



నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

కదిరి, జనవరి 6 ప్రభాతవార్త

గత 56 రోజులుగా కడప రీజియన్‌లో ఉద్యోగుల సమస్యల పరిష్కారానికై రిలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ, కడప జిల్లా ప్రజా రవాణా అధికారి మొండివైఖరి అవలంబిస్తు..సమస్యలు పరిష్కరించలేదు. దీనిని నిరసిస్తూ మంగళవారం కదిరి డిపోలో నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోషియేషన్ నాయకులు డిపో అధ్యక్షుడు జి.రామక్రిష్ణ అధ్యక్షతన గేట్ మీటింగ్ నిర్వహించి నిరశన వ్యక్తం చేసినారు. కడప జిల్లా సమస్యలపై వెంటనే పరిష్కారము చూపించకపోతే..ఉద్యమం తీవ్రతరం చేస్తామని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.వి.రమణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డిపో సెక్రటరీ బైరిశెట్టి, ఓబులేసు, లక్ష్మినారాయణ, సలీం బేగ్, అశ్వర్థనారాయణ, నరశింహులు, శ్రీనివాసులు, నారాయణ రెడ్డి, గంగన్న పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రారంభమైన జె.సి క్రికెట్ టోర్నమెంట్ సీజన్-4

- బ్యాటింగ్ చేసి టోర్నమెంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి





టాస్ వేస్తున్న దృశ్యం, బ్యాటింగ్ చేస్తూ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జనవరి 6 ప్రభాతవార్త

జె.సి క్రికెట్ టోర్నమెంట్ 2026 సీజన్-4లో భాగంగా తాడిపత్రి ప్రభుత్వ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి బ్యాటింగ్ చేసి టోర్నమెంటును మంగళవారంన ప్రారంభించారు. మొదటి రోజు ఐదు మ్యాచ్‌లు జరిగాయి. మొదటి మ్యాచ్ మెజిస్టిక్ హీటర్స్ వర్సెస్ కెఎల్‌వి బాయ్స్ మధ్య జరుగగా మ్యాచ్‌లో మెజిస్టిక్ హీటర్స్ జట్టు టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 82 పరుగులు సాధించింది. 83 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన కేఎల్‌వి బాయ్స్ జట్టు 60 పరుగులు మాత్రమే చేసి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో అక్రమ్ ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా నిలిచాడు. రెండవ మ్యాచ్ లవన్ స్పోర్ట్స్ వర్సెస్ లెజెండ్రీ వారియర్స్ మధ్య జరుగగా లెజెండ్రీ వారియర్స్ జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేపట్టిన లవన్ స్పోర్ట్స్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 119 పరుగులు సాధించింది. జట్టులో లవన్ 43 పరుగులు సాధించగా ప్రసాద్ 54 పరుగులు సాధించాడు. 120 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన లెజెండ్రీ వారియర్స్ జట్టు 66 పరుగులు మాత్రమే సాధించి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ప్రసాద్ 54 పరుగులు సాధించి ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్ గా నిలిచాడు. మూడవ మ్యాచ్ ఆల్ఫా 11 వర్సెస్ ఏకేబి బుల్స్ మధ్య జరుగగా ముందుగా టాస్ గెలిచిన ఆల్ఫా లెవెన్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లో 82 పరుగులు సాధించింది. 83 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన ఏకేబి బుల్స్ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 70 పరుగులు మాత్రమే సాధించి 12 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. ఈ మ్యాచ్ లో సందీప్‌సాయి నాలుగు వికెట్లు తీసుకొని మాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నిలిచాడు. మధ్యాహ్నం జరిగిన పల్లెల జట్ల మ్యాచ్‌లో అప్పేచర్ల 11 వర్సెస్, చింతలాయపల్లి విజన్స్ యాడికి జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్ గెలిచినా అప్పేచెర్ల లివింగ్ జట్టు బ్యాటింగ్ ఎంచుకొని నిర్ణీత 8 ఓవర్లలో 70 పరుగులు మాత్రమే సాధించింది. 71 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన చింతలాయపల్లి విజన్స్ యాడికి జట్టు 6.5 ఓవర్లలో 74 పరుగులు చేసి విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఉదయ్‌కుమార్‌రెడ్డి 2 వికెట్లు అలాగే 13 పరుగులు చేసి మ్యాన్ అఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. చివరి మ్యాచ్‌లో పెద్దపొలమడ వర్సెస్ హనుమాన్ టైగర్స్ పెద్దపప్పూరు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో హనుమాన్ స్ట్రైకర్స్ పెద్దపప్పూరు జట్టు టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకుంది. మొదట బ్యాటింగ్ చేసిన పెద్దపొలమడ జట్టు నిర్ణీత 8 ఓవర్లలో 106 పరుగులు సాధించింది. జట్టులోని ఫణీంద్ర 25 బంతుల్లో 60 పరుగులు సాధించాడు. అలాగే 6 సిక్సులు, 5 ఫోర్లతో చెలరేగాడు. 107 పరుగుల విజయ లక్ష్యంతో బరిలోకి దిగిన హనుమాన్ టైగర్స్ పెద్దపప్పూరు జట్టు 57 పరుగులు మాత్రమే సాధించి ఓటమిపాలైంది. ఈ మ్యాచ్‌లో ఫణీంద్ర ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. బుధవారం మరో ఐదు మ్యాచ్‌లు జరగనున్నాయి.

# బిజెపి ఓబిసి మోర్చా జిల్లా జనరల్ సెక్రటరీగా జెరిపిటి శంకర

నల్లచెరువు జనవరి 6 ప్రభాతవార్త



జెరిపిటి శంకర

సత్య సాయి జిల్లా బిజెపి నూతన కమిటీ సమావేశాన్ని జిల్లా నాయకులు రాష్ట్ర సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఓబీసీ మోర్చా జిల్లా జనరల్ సెక్రెటరీగా జెరిపిటి శంకరంను నియమించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమపై నమ్మకాన్ని ఉంచి పదవిని నాకు నియమించడంతో పార్టీ బలోపేతానికి కష్టపడి పార్టీని ముందుకు తీసుకెళ్తామనీ తెలుపుతూ భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు జిఎం సేకర స్వామి, మరియు రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ, రాష్ట్ర విద్య వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్, ఓబీసీ మోర్చా రథ అధ్యక్షుడు గోపి, శ్రీనివాసులు, రాష్ట్ర ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి బండి ఆనంద్, అదేవిధంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్, ఎక్స్ ఎమ్మెల్యే పార్థసారథి రాష్ట్ర యువ మోర్చా మాజీ అధ్యక్షుడు మిట్ట వంశీకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తలుపుల గంగాధర్, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు మాజీ కేశవరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కదిరి మార్కెట్ యార్డ్ సమీవుల్లా, జిల్లా మైనారిటీ మాజీ అధ్యక్షులు బార్ ఇంతియాజ్ అహ్మద్, విడగొట్టు అశోక్ కుమార్, వీరందరూ నాపై నమ్మకంతో నియమించినందుకు నియోజకవర్గం బిజెపి నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నామని తెలియజేశారు.

